అధికారులకు సూచనలు ఇస్తున్న పింకేశ్‌కుమార్

నేడు ఓబుల్‌కేశ్వాపూర్‌లో గవర్నర్ పర్యటన

ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

జనగామ రూరల్, ఆగస్టు 28 : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్‌కు రానున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మధ్యాహ్నం ఒంటి గంటకు చేరుకుంటారని వివరించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే మొక్కలు నాటుతారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐసీడీఎస్ సిబ్బంది, గ్రామస్తులతో మాట్లాడుతారని పేర్కొన్నారు. గవర్నర్ పర్యటన విజయవంతానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. జడ్పీ సీఈవో సరిత, పంచాయతీ అధికారి స్వరూపారాణి, మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి, డీఈవో రాము, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవోలు ఉప్పుగల్లు సంపత్‌కుమార్, రఘు రామరాజు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం

గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్

పాలకుర్తి రూరల్, ఆగస్టు 28: రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న యువత నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచామని రియాజ్ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ కుమార్, కమ్మగాని శ్రావణ్‌కుమార్, కత్తుల రాంచందర్, రేగుల నరేశ్, దామోదర్, ఉపేందర్, వినయ్ ఉన్నారు.

పాలకుర్తిలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేసి వివరాలు తెలుసుకుంటున్న రియాజ్

సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేశ్

నర్మెట, ఆగస్టు 28: సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన ధరావత్ రమేశ్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించడం హర్షణీయమన్నారు. బంజార ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

నర్మెటలో పెట్రోల్ బంకు ప్రారంభం

నర్మెట, ఆగస్టు 28: మండల కేంద్రంలోని ఆగాపేట రోడ్డులో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్‌ను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, భూక్యా జయరాంనాయక్, నాయకులు బైరగోని అంజయ్య, చెవుల పరశురాములు, నూనావత్ రాజ్‌కుమార్ , ప్రజ్ఞాపురం శ్రీధర్, గొల్లపల్లి అంజయ్య, బుర్ర రాజు, శివరాత్రి మహేశ్ పాల్గొన్నారు.

VAAGDEVI ENGINEERING COLLEGE
Autonomous, Accredited by NAAC with"A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.
EAPCET Code: VGWL
EAPCET- 2024 SPOT ADMISSIONS
A few seats are available in ECE branch. Interested eligible candidates who have not taken admission in any other institution can apply in person on or before 02-09-2024 by 02:00pm. Students are advised to attend Spot Admissions with all Original Certificates and tuition fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 28-08-2024 Sd/-Principal
Contact No. 8886536969 | www.vecw.edu.in

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA
SPOT ADMISSIONS : TGEAPCET- 2024-25
Few seats are available in I-B.Tech CSE, CSE(AI&ML), CSE(DS), CSE(Cyber Security) and ECE branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on 31.08.2024 at 10:00a.m. Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee.
Admissions will be made as per the guidelines issued by the Convenor, TGEAPCET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.
Date:29.08.2024 Sd/- Secretary & Correspondent

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
WARANGAL-506015
(An Autonomous Institute under Kakatiya University, Warangal)
NIRF 2024 Rank Band: 201-300; NAAC-'A' Graded Institute; ISO 9001:2015
Ph No. 7382564888, 9392055211 website: www.kitsw.ac.in
SPOT ADMISSIONS – FIRST YEAR B.TECH.
Date: 30.08.2024 (Friday); Time: 11.00 a.m.
Few seats are available in ECI, EEE, ME & CE
For more details, please visit college website: www.kitsw.ac.in
Candidates may attend for spot admission with all original certificates (TGEAPCET-2024 Hall Ticket/Rank Card, SSC Memo, Intermediate Marks Memo, Study Certificates, Caste Certificate, Transfer Certificate etc.) along with the Tuition fee/Other fee of Rs. 1,35,500/- at 11.00 a.m. on 30.08.2024 at the office of the Institute. A processing fee of Rs. 1300/- or Rs. 2100/- will be collected from TGEAPCET-2024 Qualified or Not Qualified candidates respectively.
Spot admissions will be made as per the guidelines prescribed by the Convener, TGEAPCET-2024 (Admissions).
CONTACT FOR SPOT ADMISSIONS: 9866111404
Date: 28.08.2024 Sd/- CHAIRMAN

జనగామలో విద్యుత్ అమరులకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

ఇప్పగూడెంలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

బషీర్‌బాగ్ అమరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- విద్యుత్ పోరాట వీరుల ఆశయాలను సాధించాలి
- మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

జనగామ చౌరస్తా/బచ్చన్నపేట/ స్టేషన్‌ఘన్‌పూర్/ పాలకుర్తిరూరల్, ఆగస్టు 28 : విద్యుత్ అమవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం .జనగామలోని సీపీఐ కార్యాలయంలో, బచ్చన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం, పాలకుర్తిలో సీపీఎం నేతృత్వంలో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. జనగామలో మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో నాటి టీడీపీ ప్రభుత్వం ఓ వైపు కరెంట్ కోతలు విధించడంతో వ్యవసాయం కష్టతరంగా మారిందన్నారు. మరోవైపు అత్యధికంగా కరెంట్ ఛార్జీలను వసూలు చేయడంతో పేదలు నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ క్రమంలో కమ్యూనిస్టు పార్టీల నేతృత్వంలో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఆందోళన నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. నాడు పోలీసులు కాల్పులు జరపడంతో ముగ్గురు అమరులయ్యారని, వందలాది మంది గాయపడ్డారని ఆయన వివరించారు. నాటి పోరాట ఫలితంగానే నేటి పాలకులు పేదలతోపాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని తెలిపారు. జనగామలో నిర్వహించిన సమావేశంలో నాయకులు అనిల్, జనార్దన్, పైస రాములు, నాగరాజు, ప్రభాకర్, తులసి పాల్గొన్నారు. బచ్చన్నపేటలో జరిగిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ మాట్లాడుతూ విద్యుత్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు ఆశోక్, వెంకటప్ప, రాజవ్వ, సులోచన, మాధవి, లక్ష్మి, జయవ్వ, రమ, బలరాములు, ఐలయ్య పాల్గొన్నారు. ఇప్పగూడెంలో నిర్వహించిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ మాట్లాడుతూ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తిగా పేదల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఇందుకోసం ఐక్యంగా నిలు వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దైద రాములమ్మ, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య, పోలాసు కిష్టయ్య, మండపురం అంజయ్య, పోలా సు సాంబయ్య, పిట్టల శ్రీనివాస్, నెలమంచ రాం రెడ్డి, కుమ్మం రాజు, కొలిపాక అశోక్, చట్ల యాక య్య, పోలసు సురేశ్ పాల్గొన్నారు. పాలకుర్తిలో నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, నాయకులు చిట్యాల సోమన్న, అమృతారెడ్డి, యాకయ్య, రాంమూర్తి వెంకటరమణ పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

లింగాలఘనపురం, ఆగస్టు 28 : వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వీహెచ్‌పీఎస్ నాయకుడు పోరెడ్డి భూపాల్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు జెండాను ఆవిష్కరిచారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల సాధన కోసం నిర్వహించిన పోరాటంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పాత్ర మరువలేనిదన్నారు. రానున్న రోజుల్లోనూ హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, నాయకులు సురేశ్, యాకయ్య, రాములు, సోమయ్య, రాంచందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట, జఫర్‌గఢ్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

లింగాలఘనపురం/జఫర్‌గఢ్, ఆగస్టు 28 : శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం లింగాలఘనపురం, జఫర్‌గఢ్ మండల్లాలో ఘనంగా నిర్వహించారు. నవాబుపేటలోని కోదండరామస్వామి ఆలయం, జఫర్‌గఢ్‌లో ముదిరాజ్ సంఘు యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమాలను వైభవంగా కొనసాగించారు. మరోవైపు వేల్పుగొండ లక్ష్మీ నరసింహస్వామి రథాన్ని వీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఆశోక్, రవితేజ, వసంత, రమేశ్, ఎల్లగౌడ్, అర్చకులు నర్సింహచార్యులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో ఉట్టి కొడుతున్న యువకులు

ఫర్టిలైజర్స్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలి

జనగామ చౌరస్తా, ఆగస్టు 28 : ఫర్టిలైజర్ డీలర్స్‌కు మార్క్‌ఫెడ్ సంస్థ నుంచి యూరియా సరఫరా చేయాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరి గోపయ్య, సీహెచ్ సదానందం మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలు అయిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం మార్క్‌ఫెడ్ వద్ద ఆరు లక్షల టన్నుల యూరియా బఫర్ స్టాక్‌గా పేరుకుపోయిందన్నారు. అయినా డీలర్లకు యూరియాను కంపెనీలు అలాట్ చేయడం లేదని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను విక్రయిస్తున్న ప్రైవేట్ డీలర్స్‌కు, కేవలం యూరియా విషయంలో మాత్రం మార్క్‌ఫెడ్ అవకాశం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియాను డీలర్లు విక్రయించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కే రవీందర్, వివిధ మండలాలకు చెందిన ఫర్టిలైజర్స్ డీలర్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫర్టిలైజర్ డీలర్లు

ఇసుక డంప్ స్వాధీనం

రఘునాథపల్లి, ఆగస్టు 28 : మండలంలోని నిడిగొండ వాగు నుంచి అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్ల రాజు నిడిగొండ వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేసి శ్రీ పరివార్ యోగా ఆశ్రమం వద్ద, కురుమగూడెంలోని బండి కొమురయ్య ఖాళీ స్థలంలో డంప్ చేశారు. ఆర్ఐ శరత్‌చంద్ర పరిశీలించి రాజును తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సుమారు 10 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

బీజేపీ మండల కన్వీనర్‌గా సాక్కం అనిల్‌కుమార్

నర్మెట, ఆగస్టు 28: బీజేపీ మండల కన్వీనర్‌గా మండలంలోని ఆగాపేటకు చెందిన సాక్కం అనిల్‌కుమార్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం నియామకపు పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రుణమాఫీ కోసం రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

తరిగొప్పుల, ఆగస్టు 28 : రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ కాని రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించారు. ఈ మేరకు బుధవారం జనగామ ఏడీఏ బీనా ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని రేషన్‌కార్డు గ్రూపింగ్ చేసి వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కమల తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ బీనా

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : రుణమాఫీ అమలుపై గ్రామాల్లో బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయాధికారులు సర్వే చేశారు. రేషన్‌కార్డు లేని రైతు కుటుంబాల వివరాలు సేకరించారు. మండలంలో 368 మంది రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. రుణమాఫీ కాని రైతుల వివరాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

స్టేషన్ ఘన్‌పూర్/రఘునాథపల్లి/పాలకుర్తిరూరల్, ఆగస్టు 28 : గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ రూరల్ సీఐలు జీ వేణు, శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వినాయక చవితి వేడుకలపై బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లిలోని పోలీస్ స్టేషన్‌లలో వివిధ మతాల పెద్దలతో వారు సమావేశాలు నిర్వహించారు. సీఐలు మాట్లాడుతూ మన దేశం అన్ని మతాలకు నిలయమన్నారు. అందరూ అన్ని మతాలను, పండుగలను గౌరవిస్తారని వివరించారు. గణేశ్ ఉత్సవ కమిటీలు మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాలను రోడ్డుపైకి రాకుండా ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా మతాల పెద్దలు రహమతుల్లా, మహమ్మద్ సమీర్, ఎండీ దస్తగిరి, మాషూక్. పాస్టర్ తాటికొండ బాలస్వామి. సింగపురం రాజు, సింగపురం నాగయ్య, జీడి రమేశ్, ముగ్దుపురం కిశోర్, తాటికొండ వెంకటస్వామి, సత్యనారాయణ రెడ్డి, రాజేశ్, రాజు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

పాలకుర్తిలో..

గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై ఎం సాయి ప్రసన్నకుమార్ సూచించారు. బుధవారం పాలకుర్తిలోని పోలీస్ స్టేషన్‌లో గణేశ్ ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మైక్ సెట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై ఎం లింగారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

పెదమడూరు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా నరసింహ

దేవరప్పుల, ఆసగ్టు 28: మండలంలోని పెదమడూరు గ్రామ కాంగ్రెస్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోనగిరి నర్సింహ, ఉపాధ్యక్షుడిగా రాపాక యాదగిరి ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసారపు ధర్మారెడ్డి, కాడబోయిన గణేశ్, రాంచందర్‌నాయక్, సైదుల్‌రెడ్డి, నాయకపు శ్రీనివాస్ పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు పలువురి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఆగస్టు 28 : మండలంలోని వీఎస్సార్ నగర్‌కు చెందిన కాలియ చిట్టిబాబు భార్య శాంతమ్మ ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి మృతురాలి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో ఉన్న ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ కట్కూర్, వీఎస్సార్.నగర్ నాయకులు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పడమటికేశ్వాపూర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎర్రోళ్ల కుమారస్వామి తల్లి ఎల్లమ్మ మంగళవారం మృతి చెందారు. మృతురాలి కుటుంబాకి బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు జంగిటి విద్యానాథ్ రూ.5 వేలు సాయం పంపగా, గ్రామ అధ్యక్షుడు చల్లా సంతోష్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, రవీందర్, నర్సింహ, గణేశ్, సాయిరాం, శ్రీధర్, నర్సయ్య పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక సాయం అందిస్తా

పేదలను ఆదుకునేందుకు తనవంతు చేయూతనిస్తానని బీఆర్ఎస్ మండల నాయకుడు కోడూరు శివకుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని కొన్నెకు చెందిన కర్రె వజ్రమ్మ, కొమురయ్య కుమార్తె అన్విక వివాహం బుధవారం నిర్వహించగా ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రూ.5 వేలు సాయంగా అందజేశారు. ఆయన వెంట నాయకులు ఆగయ్య, సిద్ధిరాములు, శ్రీనివాస్, ఉప్పల్‌రెడ్డి, కిష్టయ్య, లక్ష్మణ్ ఉన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

శ్రీకాంత్(ఫైల్)

దేవరుప్పుల, ఆగస్టు 28: మనస్తాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జోగు శ్రీకాంత్(28) ఏ పని చేయకుండా సెల్‌ఫోన్ చూస్తూ కాలం గడుపుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం అతడి తండ్రి మైసయ్య మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీకాంత్ పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని జనగామ ఏరియా దవఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు.

ఎర్రగొల్లపహాడ్‌లో పటాకులు కాల్చి నినాదలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేంద్ర ప్రభుత్వ కుట్రలపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

జనగామ రూరల్, ఆగస్టు 28 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయంగా బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినా, చివరికి న్యాయమే గెలిచిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తూ మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌లో మండల పార్టీ అధ్యక్షుడు బూరగోని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై ఈడీ, సీబీఐతో కేసులు బనాయిస్తున్నదన్నారు. అయినా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భయపడరని, ప్రజల కోసం పోరాటం చేస్తారని తెలిపారు.

పోగొట్టుకున్న నగదును అందించిన ఎస్సై

బాధితుడికి నగదును అందిస్తున్న ఎస్సై నగేశ్

నర్మెట, ఆగస్టు 28: ద్విచక్ర వాహనదారు పోగొట్టుకున్న నగదును స్థానిక ఎస్సై అందజేసిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై వైనాల నగేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్మెటకు చెందిన చింతకింది రమేశ్ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపులో పనిచేస్తున్నాడు. ఈ నెల 26న వైన్స్‌కు సంబంధించిన రూ.4,07,800ను కవర్‌లో తన బైక్‌లో పెట్టుకుని అక్కన్నపేటకు బయల్దేరాడు. నర్మెట హెచ్‌పీ పెట్రోల్ పంపు దాటిన తర్వాత పరిశీలించగా డబ్బు కనిపించలేదు. వెంటనే నర్మెటకు చెందిన గోపగోని శ్రీధర్‌తో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా డబ్బు సంచి దొరికిన వ్యక్తిని గుర్తించి విచారించారు. డబ్బు దొరికిందని అతడు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైకి అందించారు. దీంతో బాధితుడు చింతకింది రమేశ్‌కు పోగొట్టుకున్న నగదును ఎస్సై అందించారు. దీంతో రమేశ్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధుల నివారణకు కృషి

బచ్చన్నపేట, ఆగస్టు 28 : సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా గ్రామాల్లో దోమలను అరికట్టేందుకు బయోటెక్స్ మందును పిచికారీ చేయిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఎంపీడీవో మల్లికార్జున్ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా బుధవారం వీధుల్లో స్ప్రే చేయించారు. నారాయణపూర్‌లో జీపీ కార్యదర్శి దేవిప్రసాద్, గోపాల్‌నగర్‌లో మోకు కవిత, బండనాగారంలో భరత్, తమ్మడపల్లి సౌజన్య, కొడవటూరులో రూపాచైతన్య బయోటెక్స్‌ను స్ప్రే చేయించారు. మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు ప్రభాకర్, లలిత, శ్రీనివాస్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో దోమల నివారణకు స్ప్రే చేయిస్తున్న దేవిప్రసాద్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED HOSPITAL STAFF
★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

PLOTS FOR SALE

★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.
NTW-14908

BUSINESS OFFER
★చాలా పెద్ద చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం. అతి తక్కువ పెట్టుబడితో ప్రతి నెల అత్యధికంగా సంపాదించుకునే సువర్ణావకాశం. సంప్ర: సెల్: 9502940056.
NTW-000

CHANGE OF NAME
I, Md.Thajuddin F/o. Amina Firdous R/o Reddy colony, Hanamkonda declare that I changed my minor daughter name from Ameena Begum to Amina Firdous.

CHANGE OF NAME
I, Md.Thajuddin F/o. Anisa Fatima R/o Reddy colony, Hanamkonda declare that I changed my minor daughter name from Reena Begum to Anisa Fatima.

CHANGE OF NAME
I, MOTTU RAVINDER (NEW NAME) previously called RAVINDAR METTU (OLD NAME) R/o H.No. 36-1-48, Dharmaram Village, Geesugonda Mandal, Warangal Dist - 506330, Teangana State, India Solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565